Regd. No: H/NL 18

ఏడి|ప్రతి 50 పైసలు

శుక్రవారం 1-10-76

నిర్మల్
రబ్బరు బెల్టులు
ఎల్లప్పుడూ వాడండి.
—డీలరు—
సాధు నారాయణరావు
అండ్ కంపెని
నెల్లూరు. ఫోన్ . 929

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 40

దీపావళి పండుగకు
అనేక
సరిక్రొత్త రకములు
వచ్చివున్నవి.
♦
మాడరన్ స్టోర్సు
ట్రంకురోడ్డు - నెల్లూరు



ఆనాటిగోపికలకు చిలిపికృష్ణుని కొంటెచేష్టలుమోజు
ఈనాటి నెల్లూరీయులకు మురళీకృష్ణ వంటకాలుప్రీతి

ఆనందపరచే మధుర రుచులు
ఆహ్లాదపరిచే మోడరన్ సర్వీస్
శుచికరమైన భోజనం, రుచికరమైన ఫలహారం

జనరంజకంగా అందిస్తూ మీ అభిమానం పొందుతున్న

హోటల్ మురళీకృష్ణ

మద్రాసు బస్టాండు, నెల్లూరు

విజయదశమి పర్వదినాన శుభాకాంక్షలందిస్తున్నది

పిల్లలకు – పెద్దలకు – పెండ్లిండ్లకు – డిన్నర్లకు – టీపార్టీలకు
స్వచ్ఛమైన వనస్పతితో రుచికరంగా స్వీట్సు అందిస్తున్న

మురళీకృష్ణ స్వీట్స్

# కోహినూర్ ఎవరికి వస్తే యేమి?

ఈసారి పాత్రికేయుడుగా కొంచెం అసాధారణంగా వ్రాయదలచినాను, అపార్థం చేసుకోవద్దని మనవి

పొద్దస్తమానం, ఎమర్జన్సీకి పూర్వం, ఎమర్జన్సీ తరువాత, పత్రికలు న్యాయంగా వృత్తాంతవార్తలో, వ్యాఖ్యలలో, శీర్షికలలో శిక్షణనివ్వకపోయినా లేక ప్రభుత్వం

**□□ చుండి జగన్నాథం □□**

కల్పించుకుని శిక్షను నిర్ణయించవలెనా అనే చర్చ వెల్వడింది, వెల్వడుతున్నది.

కొన్ని అంశాలలో ప్రభుత్వానికీ, కొన్నింట పత్రికలకూ ఎక్కువ బాధ్యత ఉన్నది. ప్రజాస్వామికంలో ప్రజల ప్రభుత్వం, ప్రజల పత్రికలు, ప్రజల సహజ స్వతంత్రంగా అభిప్రాయాలను కలిగివుంటూనే ముఖ్యాంశములందు సమన్వయ భావాన్ని రూపొందించుకుంటవి.

కాగా, ఒకప్పుడు చాలాసున్నితమైన సమస్యలు వచ్చినప్పుడు జాగరూకత లేకపోతే, కాస్త మైమరచివుంటే, చాల చిక్కులు రాగలవు. ఆ తర్వాత సమర్థనలతో, సవరింపులతో సర్దుకుని పోవలసి వస్తుంది.

ఇప్పుడు మూడు సమస్యలు మనల్నెదుర్కొన్నప్పుడు ప్రభుత్వం–పత్రికలు కూడా కాస్త మైమరచినవనిపిస్తున్నది ముందు జాగ్రత్త పడగలరనే సద్భావంతో ఈ వ్యాసం వ్రాస్తున్నాను.

ఒకటి: కోహినూర్; దీని విషయంలో పాక్ సీమకు మనకూ పేచీ వచ్చింది. ఇటీవలనే ధైర్యంచేసి మనం మన పొరుగు సీమతో సత్సంబంధాలకై ప్రయత్నం చేసినాము. దేశం, లోకం మెచ్చాయి. అంతలోనే కాశ్మీర్ సమస్యను అవలివారు లేవదీశారు గాని, వట్టి సద్దుమణిగింది. లేని సమస్యను వారు లేవదీస్తున్నారని, అతిగా దానిగిగూర్చి ప్రచారం చేస్తున్నారని, సద్దుమణగక పూర్వం, మనం ఆరోపించినాము. న్యాయంగా మనకు కలిగిన ఆందోళనను మనం వ్యక్తం చేసినాము.

ఐతే, ఇప్పుడో? కోహినూర్ తమకిమ్మని మన సోదరీ సోదరులు అడిగితే, 'ఇవ్వంపో, మీకు దానిపైన హక్కులేదు' అని బ్రిటిష్ ప్రభుత్వం అన్నదని చెప్పి, ఆ వృత్తాంతాన్ని పతాక శీర్షికలతో ప్రకటించి, ఒక విధమైన అధిక్యాన్ని మన పత్రికలలో ప్రకటించారు ప్రభుత్వం క్షమ్మనలేదు. ఇంతకంటె మెళకువగా ఆ వార్తను ప్రకటించివుండలేమా?

ఒకప్పుడు ఏకభారత రాజ్యంలోవుండి, రెండైన భాయీ-బహిన్లలో కోహినూర్ ఎవరికి వస్తే ఏం కొంప మునిగిందటి?

మనం సామ్యవాదులం కాదుగదా, అంటీ-ఇంపీరియలిస్టులంగదా, వెనకటి చక్రవర్తులలో ఎవరి పేరిదాన్ని కిరీటాన్ని అది అలంకరిస్తే ఎవరికి గర్వ కారణం?

ఏనాటి చరిత్రలో ఏమున్నది గర్వ కారణం అని ప్రశ్నించేవారితో సర్వదా ఏకీభవించలేను కాని, ఒక కలికితురాయి ఏ నృపాలుని కిరీటమలంకరించిందనే అంశం మాత్రం గర్వ కారణంకాదు. ధర్మాసనమందుండి, నిందితుడైన పుత్రునిసైతం మరణదండనకు గురిచేసి, కచ్చితంగా వుండినట్టి నృపాలురు నాకు వంద్యులు, వారి చరిత్ర మనకు గర్వకారణమే.

' ' '

రెండు: చైనాకంటె మన అభివృద్ధి గొప్పదని ఒక గొప్ప అమెరికన్ ఆర్థిక పరిశోధకుడు చెప్పిన విషయాన్ని తాటి కాయలంత అక్షరాలలో ప్రకటించాము. ధైర్యంచేసి, మనం ఇటీవలనే చైనాతో సత్సంబంధాన్ని నెలకొల్పుకున్నాము.

—కొరవ 9 పేజీలో

# కాంగ్రెస్ ప్రవేశానికి సిద్ధంగావున్నాడట శ్రీనివాసులురెడ్డి!

బాలిరెడ్డిపాళెంలో 7 లక్షల 30 వేల రూపాయల వెచ్చించి నిర్మించబోయే ముప్పయి పడకల ఆస్పత్రికి ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లు 24 తేది పునాదిరాయి వేశారు. ఆంధ్ర ప్రాంతంలో ప్రభుత్వం అనుమతించిన రెండు ఆస్పత్రులలో ఇది ఒకటి. బాలిరెడ్డిపాళెంవంటి పల్లె ప్రాంతంలో ఇంత పెద్ద ఆస్పత్రి నిర్మించ బూనుకోవడం, దానికి అన్ని కాలారిష్టాలూ దాటి పునాదిరాయి పడటం సంతోషించ దగిన విషయాలు.

సభను ఎమ్మెల్యే శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అధ్యక్షించారు; ఈ హాస్పిటల్‌ను సాధించడంలో తాను ఎదుర్కొన్న కష్టనష్టాలు వివరించారు. కొందరు ఉద్దేశపూర్వకంగా అడ్డుపడ్డారని; తాను ముఖ్యమంత్రులను కలుసుకొని ఈ ప్రాంత అవసరాన్ని నివేదించానని; వారు మంజూరుచేశారని అంటూ ముఖ్యమంత్రిని, మంత్రి రాజమల్లును పొగిడారు. రాజమల్లు గారు తనను 'ఏం మీరింకా కాంగ్రెసులో చేరలేదే?' అని అడిగారట. దానికి జవాబుగా, తాను కాంగ్రెసులో చేరడానికి రెడీగా వున్నానని; ఇందిరాగాంధి ఇరవై సూత్రాలను తానుమనస్ఫూర్తిగా బలపరుస్తున్నానని; ముఖ్యమంత్రి వెంగళరావుగారి మీద తనకు చక్కని విశ్వాసమున్నాయని ప్రకటించి; కాంగ్రెసులో చేరేదాకా, తన ఎన్. డి. ఎఫ్. సభ్యులందరూ చేరే ఉద్దేశంతో వున్నామని అన్నారు సుస్పష్టంగా.

**బాలిరెడ్డిపాళెం ఆస్పత్రి శంకుస్థాపన– మంత్రి రాజమల్లు**

కొన్ని ప్రాజెక్టులు మంజూరయినాయని, త్వరలో వాటిని ప్రారంభించే ప్రయత్నంలో వున్నామని తెలియజేశారు.

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి – ఈ ఆస్పత్రి సముద్రతీర ప్రాంత ప్రజలకు, ముఖ్యంగా హరిజనులు, పట్టెపు వాళ్ళకు ఎంతగానో ఉపకరించగలదని అన్నారు.

మంత్రి రాజమల్లు రాజకీయవాదులను విమర్శించారు. వారు అధికారులను పెడదోవ పట్టిస్తున్నారని; తాము అధికారుల మీదనే ఆధారపడవలసివస్తున్నా, వారు

— కొరవ 9 వ పేజీలో


విజయదశమి పర్వదినాన ప్రారంభం!

( అక్టోబరు 2 తేది, శనివారం )

డి. ఎస్. రెడ్డి & సన్స్

16/610 సుబేదారుపేటరోడ్డు :: నెల్లూరు.

డీలర్స్


ఆల్విన్ స్టీల్ ఫర్నిచర్, ఎలక్ట్రికల్ పరికరములు

జె. జె. ఫోం ప్రాడక్టులు

మావద్ద సరసమైన ధరలకు లభించును

—డేగా వెంకటకృష్ణారెడ్డి,
మేనేజింగ్ పార్టనర్.

గమనిక : ఆల్విన్ స్టీలు బీరువాలు స్కీము మరియు వాయిదాల పద్ధతిలో కూడా ఇవ్వబడును.



## విజయదశమి విజయారంభం!

# రాజ్ కిషోర్ థియేటర్

## బుచ్చిరెడ్డిపాళెం

**అక్టోబరు 2 తేది మధ్యాహ్నం 12-30 గంటలకు**



ప్రారంభకులు

**శ్రీ పిడతల రంగారెడ్డి**

( ఆర్థిక, సమాచారశాఖామాత్యులు )

సభాధ్యక్షులు

**డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి**



ఆహూతులెల్లరు విచ్చేసి ఆశీర్వదింప ప్రార్థన

—అత్తిపల్లి మల్లారెడ్డి
ప్రొప్రయిటరు

## సాంకేతిక నిపుణులు

ఆర్కిటెక్ట్స్ మరియు ఇంజనీరు : శ్రీ టి. కోదండరామరెడ్డి - నెల్లూరు. ప్రొజెక్షన్ మరియు సౌండ్ సిస్టమ్ : **Westrex Cinerama, Bombay, installed by Sri V. M. Mani, Westrex Engineer,** సీటింగ్ పర్యవేక్షణ : బెంగుళూరు సినీ ఫర్నిచర్సు. రైల్వే ఫీడర్సురోడ్- నెల్లూరు, ఎలక్ట్రీషియన్ ; శ్రీ కె. సి. కన్నెయప్ప - నెల్లూరు. తాపీ మేస్త్రి : శ్రీ మల్లెంబాక మస్తానయ్య - ఇసకపాళెం. కొయ్యపని : శ్రీ షేక్ దస్తగిరి. పెయింట్ సప్లయర్స్ : శ్రీ శ్రీనివాస పెయింట్స్ అండ్ హార్డువేర్ స్టోర్సు - కోవూరు.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A P.)